క్లుప్తంగా

ఘనంగా ఆలయ పునఃప్రతిష్ఠ



పేరుపాలెంలో ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: పేరుపాలెం లైన్ పల్లిపాలెంలో సోమవారం ఘనంగా ఆలయ పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పురాతన కొదండ రామాలయం పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పేరుపాలెం సౌత్, నార్త్ గ్రామాలకు చెందిన నాయకులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

చురుగ్గా పంట బోదె తవ్వకం పనులు



పేరుపాలెం సౌత్‌లో పంటబోదె తవ్వకం పనులు పరిశీలిస్తున్న ఏపీవో శ్రీనివాస్

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట బోదె తవ్వకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. పేరుపాలెం సౌత్, జగన్నాథపురం, కోమటితిప్ప, వారతిప్ప, కొత్తోట, కాళీపట్నం తూర్పు, కేపీపాలెం నార్త్, పేరుపాలెం నార్త్ గ్రామాల్లోని పంట బోదె తవ్వకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం పేరుపాలెం సౌత్‌లో చేపట్టిన తవ్వకం పనులతో పాటు మస్టర్‌ను ఏపీఓ వై శ్రీనివాస్ పరిశీలించారు.

విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ



కాళీపట్నం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ

మొగల్తూరు: పాఠశాలల ప్రారంభమైన మొదటిరోజునే జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు అందించాలని అధికారుల ఆదేశాల మేరకు ఉపాధ్యాయులు కిట్లను సిద్ధం చేశారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలు 68, ప్రాథమికోన్నత పాఠశాలలు 5, ఉన్నత పాఠశాలలు 10 ఉన్నాయి. వీటికి సంబంధించి సుమారు 5,400 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ముందుగానే ఆయా పాఠశాలకు పంపించారు. సోమవారం పాఠశాలలు తెరుచుకున్న తరువాత విద్యార్థులకు జేవీకే కిట్లను పంపిణీ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పోడూరు: కాకినాడ జిల్లాలో ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు జిన్నూరుపాలెం యువకులు మృతిచెందిన విషయం తెల్సిందే. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుక్కల ఉమాసత్యసాయి, మల్లుల ఆంజనేయులు కుటుంబాలను సోమవారం ఎమ్మెల్సీ, పాలకొల్లు నియోజవర్గ ఇన్‌ఛార్జి కవురు శ్రీనివాస్ పరామర్శించారు. బస్సు ఢీకొన్న దుర్ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. ప్రభుత్వపరంగా మృతుల కుటుంబాలను ఆదుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఉపసర్పంచ్ దండు గోపాలకృష్ణంరాజు, జిన్నూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్యరాజు మృతుల కుటుంబాలను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

జగన్ మా జీవితాల్లో వెలుగులు నింపారు

నరసాపురం: ముఖ్యమంత్రి మా జీవితాల్లో వెలుగులు నింపారని నరసాపురం వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లు సత్యనారాయణ, నర్సింహరాజు కృతజ్ఞతలు చెప్పారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తూ ఇటీవల ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసి శాలువా కప్పి సత్కరించారు. ముదునూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రవి, మోహన్ పాల్గొన్నారు.

మంగళ సూత్రాలు పోయాయంటూ ఫ్లెక్సీ ఏర్పాటు

పాలకొల్లు అర్బన్: మంగళ సూత్రాలు సెంటిమెంట్‌తో కూడిన అంశం. అవసరానికి వాటిని తాకట్టు పెడదామన్నా ఎవరూ తీసుకునేందుకు ముందుకురారు. అయితే గత రాత్రి ఓ వివాహానికి హాజరైన దొమ్మేటి గంగాధర్ తన భార్య మెడలోని 4 కాసుల బంగారు మంగళ సూత్రాలు రోడ్డు మీద జారిపోయాయి. దీంతో ఆయన పలు ముఖ్య కూడళ్లలో ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఎవరికైనా మంగళ సూత్రాలు దొరికితే అందించాలని కోరుతున్నారు. మంగళ సూత్రాలు పోవడం అశుభంగా ఆ కుటుంబం భావించి తమ ఆవేదనను ఫ్లెక్సీ ద్వారా వెల్లడించారు.

విద్యారంగంలో విప్లవాత్మక మార్పు



పెనుమదం జెడ్పీహైస్కూలులో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేస్తున్న పెదపాటి పెద్దిరాజు తదితరులు



పూలపల్లిలో విద్యా కానుక కిట్లు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు



పోడూరులో జగనన్న విద్యాకానుక కిట్లు అందజేస్తున్న జెడ్పీ ఫ్లోర్‌లీడర్ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్

- చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- తూర్పుతాళ్లులో జగనన్న విద్యాకానుక పంపిణీ ప్రారంభం

నరసాపురం రూరల్: విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. సోమవారం నరసాపురం మండలం తూర్పుతాళ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నరసాపురం నియోజకవర్గస్థాయి జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డురాకూడదన్న ఉద్దేశ్యంతో అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలతో పేద కుటుంబాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించుకునేందుకు బాసటగా నిలుస్తున్నాయన్నారు. మన బడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మౌలిక సదుపాయాలను కల్పించి అభివృద్ధి చేశారని ప్రసాదరాజు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 15,700 మంది విద్యార్థులకు రూ.4 కోట్లు విలువ చేసే విద్యాకానుక కిట్లను అందిస్తున్నామన్నారు. తూర్పుతాళ్ల హైస్కూల్‌కు నాడు–నేడు కార్యక్రమం ద్వారా రూ.2.37కోట్లతో పాఠశాల ఆధునికీకరణ, అదనపు తరగతి గదుల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేసినట్టు ప్రసాదరాజు వివరించారు. ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న మాట్లాడుతూ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు వృద్ధిలోకి రావాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యాదీవెన కిట్లను ప్రసాదరాజు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో పిల్లి పుష్పరాజ్యం అధ్యక్షత వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నరసాపురం, మొగల్తూరు జెడ్పీటీసీలు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని బాపూజీ, ప్రధానోపాధ్యాయుడు దొండపాటి అనిల్‌కుమార్, అంద్రాజు చల్లారావు, కడలి పద్మారావు, కరింశెట్టి రంగారావు, చామకూరి నాగేశ్వరరావు, కడలి సోంబాబు, దొంగ సత్యనారాయణ, పోలిశెట్టి గోపీనాథ్, బ్రహ్మాజీ, దొండపాటి వెంకట్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి ముత్యాలరావు, తంగెళ్ల వెంకట్రావు, బందారు ఇస్సాకు, అల్లం చిన్న, తిరుమాని తాతారావు, బళ్ల హనుమంతరావు, కోడి రఘు, సుధాకర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

యలమంచిలి: ప్రతి మనిషికి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు ఏర్పడుతుందని ఎంపీపీ రావూరి వెంకట రమణ అన్నారు. ఏనుగువానిలంక, యలమంచిలి గ్రామాల్లోని పలు పాఠశాలల్లో సోమవారం ఆమె జగనన్న విద్యా కానుక కిట్‌లను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు మేళం రామాంజనేయులు, మేళం శేషవేణి, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ, బళ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యా కానుక కిట్ల పంపిణీ

పాలకొల్లు అర్బన్: విద్య కోసం ప్రభుత్వం వేలాది కోట్లు వ్యయం చేస్తోందని మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు అన్నారు. పూలపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యా కానుక కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కేవీ విజయలక్ష్మి, అరట్లకట్ట జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం జీటీవీ కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు ఉనికిలి శ్రీనివాస్, గంటా వెంకన్న, దొమ్మేటి లోకేష్, అన్నవరపు వెంకటరమణ, కడలి ఆంజనేయులు పాల్గొన్నారు. చింతపర్రు ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మి విద్యార్థులకు విద్యా కానుక కిట్లు అందజేశారు. సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, ఉపసర్పంచ్ పెన్మెత్స వెంకట కృష్ణంరాజు పాల్గొన్నారు. హెబ్రోన్ ఎయిడెడ్ స్కూల్‌లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు చేతుల మీదుగా విద్యా కానుక కిట్లు అందజేశారు. హెచ్‌ఎం జల్లి సాగర్ ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు అండగా సీఎం జగన్

పెనుగొండ: రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఆచంట ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకర ఇందిర సీతారామ్ అన్నారు. కొడమంచిలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, సొసైటీ అధ్యక్షుడు కాండ్రేగుల సత్యనారాయణలు పాల్గొన్నారు. పెనుమంచిలిలో సర్పంచ్ గణేషుల శేషవేణి, ఆచంట వేమవరంలో సర్పంచ్ జక్కంశెట్టి చంటి, కందరవల్లి సర్పంచ్ బోడపాటి బుల్లియ్య, పెదమల్లంలో సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మిలు ఆయా పాఠశాలల్లో జగనన్న కిట్లు పంపిణీ చేశారు. పెనుగొండలో సర్పంచ్ నక్కా శ్యామల సోనీ, ఎంపీటీసీ నూలి భాను, వెంకట్రామపురంలో సర్పంచ్ పిల్లి అనంతలక్ష్మి, ఎంపీటీసీ పెచ్చెట్టి లలిత, వడలిలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి పెద్దిరాజు, ఎంపీటీసీలు రెడ్డి గణేష్, చిటికెన దుర్గ బాబీలు, రామన్నపాలెంలో సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, ఇలపర్రులో మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి, ఎంపీటీసీ పడమట పద్మ నాగేశ్వరి, సిద్ధాంతంలో సర్పంచ్ చింతపల్లి గనిరాజు, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి విద్యార్థులకు జేవీకే కిట్లు పంపిణీ చేశారు.

పథకాలతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

పోడూరు: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న అమ్మ ఒడి, నాడు–నేడు, జగనన్న విద్యాకానుక, గోరుముద్దలు తదితర పథకాలతో రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకుంటున్నాయని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ గుంటూరి పెద్దిరాజు అన్నారు. పోడూరులోని కల్నల్ డీఎస్‌రాజు జెడ్పీహైస్కూలులో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్దిరాజు మాట్లాడుతూ పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వివిధ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, జెడ్పీఫ్లోర్ లీడర్ పెద్దిరాజు, ఎంపీపీ సుమంగళి సాగర్, సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు చేతులమీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్‌బ్యాగులు, బూట్లు అందజేశారు. ఎంపీడీఓ డి.సుహాసిని, ఎంఈఓ ఐ.జనార్ధనరాజు, ఎంపీటీసీ పోడూరి నాగరాజారావు, దేవస్థానం చైర్మన్ పోడూరి సత్యసాయి బాబా పాల్గొన్నారు.

పెనుమదం జెడ్పీహైస్కూల్లో సోమవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, సర్పంచ్ తానేటి బాబూరావు, ఉపసర్పంచ్ పితాని చిన్న, ఎంపీటీసీలు చుట్టుగుల్ల ఆంజనేయులు, మానేపల్లి శ్రీధర్ తదితరుల చేతులమీదుగా విద్యార్థులకు కిట్లు ఇచ్చారు. హైస్కూలు హెచ్‌ఎం డి.సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు అల్లు మురళి, బొడ్డు బాబి, బీరా రాజశేఖర్, దొంగ భాస్కరరావు పాల్గొన్నారు.

వేడంగి మెయిన్ పాఠశాలలో సోమవారం జెడ్పీఫ్లోర్ లీడర్ గుంటూరి పెద్దిరాజు చేతులమీదుగా విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు అందజేశారు. సర్పంచ్ చెల్లబోయిన శారద, గ్రామ కమిటీ అధ్యక్షుడు పేడ్ర భక్తాంజనేయులు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొట్టి రామారావు, కొట్టు నాని, ఆకుమర్తి సుగుణరావు, పీఎంసీ చైర్మన్ జె.శాంతి, హెచ్‌ఎం జి.పెద్దిరాజు, బి.లలితకుమారి పాల్గొన్నారు.

బాల, బాలికలతో పని చేయించడం నేరం



సీతారాంపురంలో న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న కామన బాల సత్యనారాయణ

మొగల్తూరు: బాల బాలికలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బాల సత్యనారాయణ తెలిపారు. సోమవరం బాల కార్మిక దినోత్సవం సందర్భంగా సీతారాంపురంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన బాలల హక్కులు, వారి విధులను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, ఉచిత న్యాయవాదులు నక్కా ఆనంద బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నరసాపురం రూరల్: నరసాపురం పట్టణంలోని వివిధ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న తొమ్మిది వార్డు వలంటీర్ల పోస్టులకు సంబంధించి దరఖాస్తులు కోరుతున్నట్లు నరసాపురం మున్సిపల్ కమిషనర్ తెలిపారు. వలంటీర్ పోస్టులకు సంబంధించి ఎస్సీ, ఓసీ ఉమెన్, ఎస్టీ, ఓసీ, బీసీ (ఈ), బీసీ (డీ), బీసీ(ఏ), బీసీ(బీ) కేటగిరిలకు ఒక్కో పోస్టు ఖాళీలున్నాయి. గ్రామ వార్డు సచివాయం ఏపీ డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. దరఖాస్తుదారుడు 10వ తరగతి ఉత్తీర్ణుడై ఉండాలని, 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వారై నరసాపురం మున్సిపాలిటీకి చెందిన వారు ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత మున్సిపల్ కమిషనర్ వారిని సంప్రదించవచ్చునన్నారు.

14న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పాలకొల్లు అర్బన్: మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 14వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని జీఎంసీ బాలయోగి సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు తెలిపారు. ఎంపీపీ చిట్టూరి కనక లక్ష్మి అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

మొగల్తూరు: ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓవ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్సై బి సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం మండలంలోని కేపీపాలెంకు చెందిన బొడ్డు రామకృష్ణ (45) వేటపై ఆధారపడి జీవిస్తున్నాడు. ఈనెల 10న వేటకు ఉపయోగించే వలను తన ఇంటి డాబాపై ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తూ జారి పడ్డాడు, తీవ్రంగా గాయపడిన అతనను కుటుంబ సభ్యులు హుటాహుటిన నరసాపురం తరలించగా, మెరుగైన చికత్స నిమిత్తం కాకినాడ తరలించారు. ఆసుపత్రిలో చికత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారని, కుమారుడు సాంబశివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు గుర్తింపు



మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసిన వేణుమాధవరెడ్డి

పెనుగొండ: వైఎస్సార్ సీపీలో కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలు, నాయకులే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రక్షణ అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఏపీ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్‌కు నూతనంగా డైరక్టరుగా నియమితులైన కొవ్వూరి వేణు మాధవరెడ్డి సోమవారం తూర్పుపాలెంలో శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిసారు. వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పడాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై హర్షం

- సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం
- కాంట్రాక్టు ఏఎన్‌ఎంల క్రమబద్ధీకరణ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకువెళతా
- ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు, చిత్రంలో ఎమ్మెల్సీ కవురు

పాలకొల్లు అర్బన్: కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న అదనపు ఏఎన్‌ఎంలను క్రమబద్ధీకరించే విషయాన్ని సీఎం దృష్టి తీసుకువెళ్లి వారికి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదించడంపై పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాలకు చెందిన కాంట్రాక్టు ఉద్యోగులు పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో సోమవారం వైఎస్సార్ సీసీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ సమక్షంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ సీఎం జగన్ కేబినెట్‌లో 10,115 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం జగన్‌ని మరలా సీఎం చేయాలని శ్రీనివాస్ కోరారు. ఎయిడెడ్ కళాశాలలో అన్ ఎయిడెడ్ అధ్యాపకులను క్రమబద్ధీకరించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ శ్రీనివాస్‌ను కాంట్రాక్టు ఉద్యోగులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంఘం పాలకొల్లు నియోజకవర్గ అధ్యక్షుడు గుడాల హరిబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు వేగేశ్న మురళీకృష్ణంరాజు, కిషోర్, మధులత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సచివాలయ కన్వీనర్ ఎంఎస్ వాసు, పితాని మురళి, కోరాడ శ్రీనివాసరావు, చినిమిల్లి గణపతిరావు, పీటర్‌సన్ చిన్ని, మోర్త గిరీష్, తలుపుల భుజంగ రావు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం అభివృద్ధి పనులు పూర్తి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తోన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: నరసాపురం నియోజకవర్గంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ. 13.80 కోట్ల నిధులు మంజూచేసి వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని ప్రభుత్వం చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన నిధులుతో చేపట్టిన పనులు 90శాతం పూర్తయ్యాయని చెప్పారు. రాష్ట్రంలోనే ప్రథమస్థానం సాధించామన్నారు. ఈ ఘనతకు కారణమైన అధికారులను ఆయన అభినందించారు. నియోజకవర్గంలో రూ.35 కోట్లకు సంబంధించి అదనపు అభివృద్ధి పనులకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జీజీఎంపీ పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏడీఈ ఆర్ స్వామి, ఏఈలు అశోక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

క్రీడా ప్రోత్సాహం అభినందనీయం



తూర్పుపాలెంలో విజేతకు బహుమతి అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఆచంట వెన్నపువారి పాలెంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం తూర్పుపాలెంలో బహుమతులు అందించారు. విజేతగా ఉండి జట్టు, రెండోస్థానంలో ఆచంట వెన్నపువారిపాలెం జట్టు నిలిచింది. విజేతలకు ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, ఆచంట వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, మదన గోపాలస్వామి ఆలయ చైర్మన్ కుక్కల కిరణ్‌ల సహకారంతో అందించారు. కార్యక్రమంలో సాయిరాం హర్ష చైతు ఆదాం తరుణ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల కృతజ్ఞతలు

కాంట్రాక్టు అధ్యాపకులుగా 24 ఏళ్ల పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయడానికి సీఎం జగన్ క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతగా ఆచంట మండల కాంట్రాక్టు అధ్యాపకులు సోమవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంట్రాక్టు అధ్యాపకులు ఎన్ సూరపరాజు, డి భాస్కర్, ఎం మహంకాళీ, ఎసీటీవీ సత్యవతి, ఏఎస్‌వీ సతీష్ కుమార్, పీ నారాయణ స్వామి, డి బాలాజీ శ్రీనివాసు, పి భారతి పాల్గొన్నారు.

ఆచంట అభివృద్ధికి కృషి

పెనుగొండ: గతంలో ఎన్నడూ లేని విధంగా ఆచంట గ్రామాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సోమవారం ఆచంటలో మట్టి పూడిక పనులను పరిశీలించారు. కూడలి అభివృద్ధికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఆచంట గ్రంథాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏనుగువానిలంక రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ



ఏనుగువానిలంకలో నూతన ఆలయంలో ప్రతిష్ఠించిన సీతారాముల విగ్రహాలు

యలమంచిలి: ఏనుగువానిలంక పంచాయతీ పల్లిపోలవరంలో నూతనంగా నిర్మించిన గణపతి శ్రీ సీతారామచంద్ర పరివార దేవతా నూతన ఆలయంలో విగ్రహ, యంత్ర, శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం కన్నుల పండువగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవాణి ట్రస్ట్ రూ.10 లక్షల ఆర్థిక సహకారంతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆలయం నిర్మించారు. సుముహూర్త సమయం ఉదయం 7.29 గంటలకు యంత్ర విగ్రహ శిఖర స్థాపన చేశారు. అనంతరం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎంపీపీ రావూరి వెంకటరమణ ఆలయానికి వచ్చి దేవేరులను దర్శించుకున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ గోదావరి విభాగ్ సంఘ చాలక్ మంతెన రామచంద్రరాజు, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మప్రచారక్ మన్నే కుమారస్వామి, జిల్లా సహ కన్వీనర్ పచ్చిపులుసు సత్యనారాయణ, జిల్లా మహిళ సహ కన్వీనర్ జానకిబాల పర్యవేక్షించారు.

అభయాంజనేయుని విగ్రహ పనులకు శ్రీకారం

నరసాపురం రూరల్: నరసాపురం పట్టణం 1వ వార్డులో నిర్మించనున్న 54 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనులకు సంబంధించి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భారీ విగ్రహ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్లాట్‌ఫారమ్ నిర్మాణ పనులు పూర్తికాగా శిల్పితో విగ్రహం చెక్కే పనుల ప్రారంభానికి సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చాగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో అనర్థం

పెనుగొండ: మాదక ద్రవ్యాలతో తీవ్ర అనర్థాలు ఏర్పడతాయని ప్రొహిబిషన్ ఎక్సైజు శాఖ సీఐ సత్యవతి అన్నారు. సోమవారం పెనుగొండలో వాసవీ మహిళా జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలు వివరించారు. ప్రిన్సిపాల్ టీడీఎల్ నరసమాంబ, ఎక్సైజు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీని అడ్డుకోవద్దు



మాట్లాడుతున్న దళిత సంఘ నేతలు

నరసాపురం రూరల్: దళితుల పేరు చెప్పి రాజకీయ డ్రామాలు ఆడొద్దని పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడుని పలువురు దళిత నేతలు హెచ్చరించారు. సోమవారం మంగళగుంటపాలెం జగనన్న లే అవుట్‌లో పూడిక పనులు జరుగుతున్న ప్రాంతాన్ని నరసాపురం నియోజకవర్గంలోని దళిత నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణాలు చేపడుతుంటే అడ్డుకునేందుకు దళితుల పేరును వాడుకుని డ్రామాలు ఆడుతున్న రామానాయుడు ఇకనైనా చౌకబారు పనులను ఆపాలని హితవు పలికారు. తనకున్న పబ్లిసిటీ పిచ్చితో జనగన్న ప్రభుత్వంలో జరుతున్న అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. 30 ఏళ్ల క్రితం చించినాడలో దళితులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను వారి వద్ద నుంచి నరసాపురం టీడీపీ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న పొత్తూరి రామరాజు, తదితర భూస్వాములు కొనుగోలు చేసి అనుభవిస్తున్నారని న్యాయవాది జాన్ కెనడీ ఆరోపించారు. రామానాయుడుకు చిత్తశుద్ధి ఉంటే దళితుల భూములను తిరిగి వారికి ఇప్పించాలని జాన్ కెనడీ పేర్కొన్నారు.దీనిపై న్యాయపోరాటం చేస్తామని కెనడీ అన్నారు. రామానాయుడుకి ప్రజలే తగిన బుద్ధిచెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో దళితనాయకులు కొల్లాబత్తుల రవి, కాకిలేటి ఆనందకుకమార్, అడిదెల శరత్, ముస్కుడి రత్నం, జిల్లెల్ల దిలీప్, రూబేన్, పడాల సత్యనారాయణ, నల్లి జెనీస్, ముస్కుడి రత్నం, పాలపర్తి బోసు, మైలాబత్తుల శ్రీను తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.